## అవుశాపూర్‌లో జాతీయ జెండాల పంపిణీ


అవుశాపూర్‌లో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** మండలంలోని అవుశాపూర్ గ్రామంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో వైయస్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి హాజరై ఇంటింటీ తిరిగి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఆగస్టు 15 దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఏగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, కార్యదర్శి సునీత, వార్డు సభ్యులు కొలిచెలిమి వీరేశం, బొడిగే శ్రీనివాస్ గౌడ్, రాధ, కె. మల్లేశ్, స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, ఏనుగు మశ్చేందర్ రెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై కట్టడాలు ఆపాలని ఇందిరానగర్ కాలనీ వాసుల వినతి


మేడ్చల్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మేడ్చల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ వాసులు

**మేడ్చల్, ఆగస్టు 14. ప్రభాతవార్త ః** మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ భవనం ముందు గల రోడ్డు చేపడుతున్న నిర్మాణాలను ఆపివేయాలని కోరుతూ ఇందిరా నగర్ కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, మేడ్చల్ ఏసిపికి వినతి పత్రం అందజేశారు. పట్టణ పరిధి మున్సిపల్ 11వ వార్డులోని ఇందిరా నగర్ కాలనీలో గల అంబేద్కర్ భవనం ముందు గల రోడ్డులో ఏదో నిర్మాణం చేపడుతున్నారని, ఈ నిర్మాణంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడమే కాకుండ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వినతిలో పేర్కొన్నారు. అంతే కాకుండ అంబేద్కర్ భవనం ముందు అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలు ఉండటంతో అక్కడ సున్నిత అంశాలు రెచ్చగొట్టే అవకాశాలు ఉన్నాయని, వెంటనే ఈ నిర్మాణ పనులు ఆపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

### బస్సు సౌకర్యం కల్పించాలని కౌన్సిలర్ దేవా వినతి


డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్ దేవ వెంచర్

**మేడ్చల్, ఆగస్టు 14. ప్రభాతవార్త ః** మేడ్చల్ మున్సిపల్ పరిధి 3 వార్డులో గల ఎస్టీ వసతి గృహం విద్యార్థులు, రాఘవేంద్రనగర్ కాలనీ, కేఎల్ఆర్ వెంచర్‌లోని ప్రజలకు, విద్యార్థులకు ప్రయాణ ఇబ్బందులు తీర్చేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ వార్డు కౌన్సిలర్ దేవ మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశాడు. వార్డు ప్రజలకు బస్సు సౌకర్యం లేక రవాణ కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సందర్భంగా కౌన్సిలర్ తెలియజేస్తూ ప్రజల సౌకర్యార్థం బస్సును నడిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రభుదాస్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### -సమ్మెకు అనుమతించాలంటూ పోలీసులకు వినతి


పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందిస్తున్న ఏఎన్ఎంలు

**కొడంగల్, అగష్టు 14ప్రభాతవార్త** కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తు రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు కే. లీలావతి, అనురాధ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర యునియన్ పిలుపు మేరకు ఈనెల 15 నుంచి ప్రభుత్వ ఆసుపత్రి ముందు టెంట్ వేసుకొని సమ్మె చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 5వేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు శాంతియుతంగా సమ్మె బాట పట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా సమ్మెకు అనుమతి ఇవ్వాలని పోలీసుకు ముందస్తుగా వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు జయమ్మ, సులోచన, పద్మావతి ఉన్నారు.

### క్షేత్రస్థాయిలో గృహలక్ష్మీ దరఖాస్తుల పరిశీలిన

**కొడంగల్, అగష్టు 14ప్రభాతవార్త** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహలక్ష్మీ పథకంలో ధరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో అదికారుల బృంధం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడుతున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలో సోమవారం తహశీల్దార్ బి. విజయ్‌కుమార్ ధరఖాస్తు దారుల ఇళ్ళకు వెళ్ళి పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేయనున్న గృహలక్ష్మీ పథకం పారదర్శకంగా చేపట్టేందుకు గాను అర్హులను గుర్తించి జిల్లా కలెక్టర్‌కు నివేదికను అందించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. గ్రామంలో చేపట్టిన ఇళ్ళ పరిశీలనలో గ్రామసర్పంచ్ సయ్యద్ అంజద్, సర్వేయర్ మురళీ, ఆర్ఐ రాఘవేందర్, కార్యదర్శి కల్పనా, ఎంపీటీసీ గోవిందమ్మ, బుగ్గప్ప, ఉపసర్పంచ్ మొగులయ్యలతో పాటు వార్డు సభ్యులు, గ్రామస్దులు ఉన్నారు.


పర్సాపూర్‌లో ఇంటింటి పరిశీలిన చేస్తున్న తహశీల్దార్

# బిఆర్ఎస్‌లో చేరిన అలియాబాద్ ఎంపిటిసి-2 కోడూరి అశోక్

**శామీర్‌పేట, ఆగస్టు 14, ప్రభాతవార్త** అలియాబాద్ గ్రామ ఎంపిటిసి-2 కోడూరి అశోక్ కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సమక్షంలో ఆయన బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని పద్మశాలి కాలనీలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఎంపిటిసి కోడూరి అశోక్ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరి గులాబి కండువ కప్పుకున్నారు. ఎంపిటిసి సభ్యులు కోడూరి అశోక్ పేర్కొంటూ కట్టమైసమ్మ ఆలయం, అలియాబాద్ గ్రామ సరిహద్దు సమస్య ఎన్నికల తరువాత మళ్లీ గెలిచాక పరిష్కరిస్తానని మంత్రి మల్లారెడ్డి హామీ ఇవ్వటంతోనే తాను కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యులు కోడూరి అశోక్ జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్‌ను వదిలి బిఆర్ఎస్‌లో చేరటాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సరిహద్దు వివాదాన్ని, చెరువుకట్ట మైసమ్మ ఆలయ సమస్యను ఎన్నికల తరువాత తాను ఎన్నికల్లో మళ్లీ గెలిచాక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మేడ్చల్ నియోజకవర్గంలో అభివృద్దికి ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. గ్రామంలోని పద్మశాలి కాలనీలో సిసి రోడ్డుకు ఆయన భూమి పూజ చేసి తాను స్వంత నిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అదే విధంగ కాలనీలో ఆలయ నిర్మాణంకు స్వంత నిధులు కేటాయించనున్నట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎంపిటిసి అశోక్‌తో పాటు రవీందర్, అవినాశ్, విజయ్‌కుమార్, రాంచందర్, భాస్కర్, రవి, ప్రసాద్, కార్యకర్తలు, యువకులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు అశోక్‌రెడ్డి, సర్పంచులు విష్ణువర్ధన్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి,


అలియాబాద్ గ్రామ ఎంపిటిసి-2 కోడూరి అశోక్ కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో చేరిన దృశ్యం

బిఆర్ఎస్ నాయకులు పి.సతీష్‌రెడ్డి, టి.అనిల్‌రెడ్డి, జగదీశ్వర్‌గౌడ్, వంగ వెంకట్‌రెడ్డి, చాంద్‌పాష, వి.నర్సింహ్మారెడ్డి, పలువురు పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**..బొమ్మరాసిపేట్‌లో..పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

బొమ్మరాసిపేట్ గ్రామంలో పలు అభివృద్ది కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి శ్రీకారం చుట్టారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టటానికి పలు చోట్ల ముహూర్తం చేశారు. తాను స్వంత నిధులు ఖర్చు చేసి గ్రామాభివృద్దికి కృషి చేస్తున్నట్లు రోడ్లను, ఆలయాలను నిర్మిస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, గ్రామ సర్పంచు ఎం.గీతమహేందర్, ఎంపిటిసి సభ్యురాలు ఎస్.ఇందిర, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.63 లక్షలతో అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

## -రోడ్లు, డ్రైనేజీ, నీటీ, పారిశుధ్య నిర్వహణ


ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ పావనియాదవ్, కమిషనర్ సాబేర్‌అలీ

**ఘట్‌కేసర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** మున్సిపల్‌లో ప్రజలకు అవసరమైన అభివృద్ది పనులు చేపట్టేందుకు రూ.63 లక్షలు కేటాయించినట్లు చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం చైర్‌పర్సన్ పావనియాదవ్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈసందర్భంగా మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలు, అభివృద్ది పనులపై పాలకవర్గం చర్చించి అవసరమైన తీర్మాణాలు చేశారు. కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ మాట్లాడుతూ మున్సిపల్ బడ్జెట్, కేటాయింపులు, తీర్మాణాల పరిమితి, పనుల విధానాలు, అవసరమైన ప్రతిపాదనలను సమావేశంలో తెలియజేశారు. రూ.63 లక్షలతో వివిధ పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మాణం ఆమోదించింది. రూ.5 లక్షలతో రోడ్ల మరమ్మత్తు పనులు, రూ.5 లక్షలు నీటి ట్యాంకర్, జేసీబీకి రూ.10 లక్షలు, బోర్‌వెల్స్‌కు రూ.10 లక్షలు, వీధిదీపాల మరమ్మత్తుకు రూ. 3 లక్షలు, పారిశుద్య సామాగ్రికి రూ. 5లక్షలు, నీటి సరఫరా పరికరాలకు రూ.5 లక్షలు, కంప్యూటర్లకు రూ.5 లక్షలు, సాధారణ నిర్వహణ పనులకు గాను రూ.15 లక్షల చొప్పున కేటాయించినట్లు చైర్‌పర్సన్ పావని యాదవ్ తెలిపారు. ఆయా వార్డులో అవసరమైన చోట్ల పనులు చేపట్టాలని కౌన్సిలర్లతో చర్చించి నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు. మున్సిపల్‌లో దాదాపు రెండు కోట్ల రుపాయల విలువైన అభివృద్ది పనులు అవసరమని పాలకవర్గం తీర్మాణం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్లూరి హేమలత, బర్ల శశికళ, కడుపోల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, బండారి వసంత, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, ఎస్‌కె.శౌకత్‌మియా, బొట్టు అరుణ, ఏఇ నరేశ్‌కుమార్, ఆర్ఐ కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి రెండో ఏఎన్ఎంలు సమ్మె

**సిద్ధిపేట రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఏఐటీయూసి ఆధ్వర్యంలో సోమవారం రెండవ ఎఎన్ఎంలు సమ్మె నోటీసును జిల్లా కలెక్టరేట్‌లో డిఐఒ విజయరాణి, డిప్యూటీ డిఎంహెచ్ఒ శ్రీనివాసులకు అందజేశారు. ఈ నెల 16 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు నోటీసులు పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపుర ం లక్ష్మన్ మాట్లాడుతూ రెండో ఎఎన్ఎంల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫల మైందన్నారు. రెండో ఎఎన్ఎంలను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలన్నారు. ఎఎన్ఎంలను క్రమబద్ధీకరణ చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బెక్కంటి సంపత్, వనజ, జాన్సీలక్ష్మీ, సునీత, సరిత, స్వప్న పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డిపేట గ్రామ కమిటీ

**తొగుట, ఆగస్టు 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు కనికి స్వామి, ఉపాధ్య క్షులు చెట్టి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సిగిరి కనకయ్య, యూత్ అధ్యక్షులుగా కనికి బయన్న చందు, కిసాన్ సెల్ అధ్యక్షులుగా చత్రి స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రాంపురం స్వామి, సోషల్ మీడియా బైతి ప్రవీణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహమ్మద్ ఫరీద్, బూత్ ఎజెంట్‌గా బైతి స్వామి, గౌరోల్ల యాదయ్య, సలహాదారులుగా దేవునూరి రామయ్య, నియమించారు. అలాగే తొగుట మండల కార్యదర్శిగా చెరుకు బాల్‌రెడ్డి, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా రాంపురం రమేష్‌లను నియమించారు. కార్యక్రమంలో స్వామి, నరేందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, లింగాల కృష్ణ, కాసర్ల నర్సింలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్, హాస్టల్ సిబ్బందికి వేతనాలు పెంచాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్**

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బందికి జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిగా చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మోడల్ స్కూల్ హాస్టల్ నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలని కోరుతూ కలెక్టరేట్‌లో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ వర్కర్స్ అతి తక్కువ వేతనాలతో పదేళ్లుగా పని చేస్తున్నారని తెలిపారు. 2018లో సర్వశిక్ష అభియాన్‌లో విలీనం చేశారని తెలిపారు. మోడల్ స్కూల్‌లో జీవో 60 అమలు చేస్తున్నారు. హాస్టల్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు వేతనాలు పెంచి నిర్దిష్ట డ్యూటీ చార్జ్ అమలు చేయాలన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల వలే అన్ని సౌకర్యాలు కల్పించాలన పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని 24 గంటల పని విధానం రద్దు చేసి 8 గంటల డ్యూటీ చార్జ్ అమలు చేయాలన్నారు. పాఠశాలల్లో, హాస్టళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాలుబాయ్, రాధిక, సుజాత, ఇందిరా పాల్గొన్నారు.

### సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్

**అమీన్‌పూర్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో సోమవారం 23వ వార్డు టైలర్స్ కాలనీలో 49 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులకు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. గతంలో కాలనీలో పర్యటించిన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నేడు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పుకొచ్చారు. అనంతరం 17వ వార్డు లక్ష్మీ శ్రీనివాస్ కాలనీ వాసులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యనరకమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, యూసుఫ్, చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, వినోద్ కుమార్, కాలనీ వాసులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### వివేకానంద అడుగుజాడలో నడవాలి : సర్పంచ్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత నడవాలని సర్పంచి సాన సాయిలు అన్నారు. సోమవారం మండలపరిధి అంబాజీపేటలో యువజన సంఘాల ఆధ్వర్యం లో స్వామి వివేకానంద విగ్రహ 5వ వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి భవాని, రషిద్, బాబు, సాగర్ పాల్గొన్నారు.

### పేదలకు ఆపన్న హస్తం సిఎం సహాయ నిధి : ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** పేదలకు మెరుగైన వైద్యం అందిం చడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తంలా ఉపయోగపడు తుందని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని భవానీ పురం కాలనీకి చెందిన సీహెచ్. లక్ష్మీ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తుంది. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు లక్ష్మీ వైద్యానికి 1 లక్ష 25 వేల రూపా యలు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** అజాదికా అమృత్ మహోత్సవం పురస్కరించు కుని బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి పాత బస్టాండు మీదుగా రూరల్ పోలీసు స్టేషన్ వరకు తిరంగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భం గా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అజాదిక అమృత్ మహోత్సవం సందర్భంగా ఈనెల 15లోపు ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద జాతీయ జెండాను ఎగర వేయాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ నా దేశం అని భావించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుంద న్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగాడి మోహన్‌రెడ్డి, విద్యాసాగర్, రాంచంద్రరావు, శ్రీని వాస్‌యాదవ్, ఉపేందర్‌రావు, మల్లేశం యాదవ్, వెంకటేశం, వేణుగోపాల్, రాములు, కుమార స్వామి, నర్సింహారెడ్డి, గోనె మార్కండేయులు, పర్శ రాములు, శంకర్, రమేష్‌గౌడ్, పద్మ, లత తదితరులు పాల్గొన్నారు.

**విభజన గాయాల స్మృతి దినం... పాల్గొన్న ఎమ్మెల్యే**

కాగా విభజన గాయాల స్మృతి దినం సంద ర్భంగా బిజెపి ఆధ్వర్యంలో మౌన ర్యాలీ నిర్వహిం చారు. జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు మూతికి నల్ల గుడ్డలు ధరించి మౌన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదు : ఎంపి

**మిరుదొడ్డి, ఆగస్టు 14, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని మెదక్ ఎంపి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల బిజెపి నాయకుల దాడిలో గాయపడిన బిఆర్ఎస్ కార్య కర్త కటిక రాజును, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీరామ్ నాగరాజు కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు సోలిపేట సుజాత రామలింగా రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్యతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేసిన బిజెపి నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జడ్పీటిసి లక్ష్మీలింగం, బిఆర్ఎస్ నాయకులు గొట్టం రాధాకృష్ణ, పోతారం మురళి, రెడ్డిపల్లి రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

### వివాదాస్పద నిర్మాణాలను పరిశీలించిన తహసీల్దార్

**వెల్దుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** వెల్దుర్తి-మెదక్ రహదారి పక్కన పానాది స్థలం ఉండేదని, అందులో ప్రస్తుతం వివాదాస్పంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సోమవారం రెవెన్యూ సిబ్బందితోపాటు తహసీల్దార్ నాగరవర్ధన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలోగల పానాది స్థలంలో ఎంపీటీసీ మోహన్‌రెడ్డి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ నిర్మాణాలు చేపడుతున్న స్థలం కోర్టు కేసులో ఉందని, అందులో ఎలాంటి పనులు చేపట్టడానికి అనుమ తులు లేవన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారివద్ద ఎలాంటి పత్రాలు లేవని రెవెన్యూ అధికారులు తెలిపారు. కోర్టు కేసులో ఉన్నందున ఏం చేయ లేమని, ఏమైనా ఉంటే కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. పానాది స్థలం గ్రామానికి సంబంధించిందని, ప్రస్తుతం నిర్మాణాలు చేపడుతు న్నప్పటికీ సరైన పత్రాలు చూపాలని అన్నారు.

### కన్యకాపరమేశ్వరి అమ్మవారికి 33 రకాల నైవేధ్యాలు

**పెద్దశంకరంపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:** అధిక శ్రావణ మాసం పురస్కరించుకొని పెద్దశంకరంపేటలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్య వైశ్య సంఘ భవనంలో 33 రకాల నైవేద్యాలను సమర్పించి మహిళలు సోమవారం మొక్కులు చెల్లించుకు న్నారు. పెద్దశంకరంపేట మండల ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సామూహిక లలితా సహస్ర పారాయణం పటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ, మండల మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు రాగం అర్చన, ప్రధాన కార్యదర్శి చకిలం విశాల తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్


మాట్లాడుతున్న ఎస్ఐ కాశీనాథ్

**పెద్దేముల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువకులు అప్రమత్తంగా ఉండాలని పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం ఇందూరులో సర్పం చ్ పద్మ మొగులప్ప అధ్వర్యంలో కమ్యునిటి పోలీస్ పోగ్రాం కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇతర వ్యక్తులతో మన వ్యక్తిగత సమాచా రాన్ని పంచుకోకూడని అన్నారు. మీకు లక్షా రూపాయిలు వచ్చింది, మీ ఏటిఎం నెంబర్, పిన్ నెంబర్ చెప్పండి, నీకు ఓటిపి వస్తుంది అది చెప్పండి ఇలాంటి విషయాలు అడిగినట్లయితే ఎట్టి పరిస్థితులలో మన సమాచారాన్ని బయటి వ్యక్తులకు చెప్పరాదని అన్నారు. ఎవరైన సైబర్ క్రైమ్ బారిన పడిన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్‌చేసి 24 గంటల్లో పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసి కుర్వ బాల్‌రాజ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మొగులప్ప, పోలీస్ సిబ్బంది రవి, జగన్, రోహిత్, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎదులాబాద్‌లో చురుకుగా సిమెంట్ రోడ్ల నిర్మాణం


ఎదులాబాద్‌లో భ్రమరాంబమల్లికార్జునస్వామి దేవాలయానికి సీసీ రోడ్డు వేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, ఆగష్టు 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో సిమెంట్‌రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తన సొంత నిధులు కేటాయించి పలు చోట్ల సిసి రోడ్లు వేయిస్తున్నారు. గ్రామంలోని గోదారంగమన్నార్‌నాయకస్వామి దేవాలయ రోడ్డు నుంచి 6వ వార్డులోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు వేశారు. మాజీ ఎంపిటిసి సభ్యులు మంకం రవి, సొసైటీ మాజీ డైరక్టర్లు కంట్లం చెన్నప్ప, పూల శ్రీనాథ్, నాయకులు కందుల మహేశ్, చిరంజీవి, బాలరాజ్‌లు పనులు పరిశీలించారు. ఈసందర్భంగా రోడ్డు వేయించినందుకు ఆలయ ధర్మకర్త చెన్నప్ప మంత్రి మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామదేవతల ఆలయాల చుట్టూ, పలు వీధుల్లో ఇబ్బందులు ఉన్న చోట్ల మల్లారెడ్డి సేవా ట్రస్టు ప్రతినిధులు సిసి వేయిస్తున్నారు. గత కొన్ని ఏళ్ల నుంచి కనీస రోడ్లకు నోచుకోని వీధుల్లో మంత్రి మల్లారెడ్డి సీసీ రోడ్లు వేయించి తమ సమస్యలను తీర్చారని వారు పేర్కొన్నారు.

## ప్రజలకు వైద్యసేవలు అందించని పల్లె దవాఖానలను తీసేయండి : ఎంపిపి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పని చేయని పల్లె దవాఖానాలను తీసేయాలని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. అవుశాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి అధ్యక్షతన సోమవారం గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి 150 రకాల మందులు, 55 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని గొప్పలు చెపుకుంటుందని అన్నారు. దవాఖానలో డాక్టర్లు లేక వైద్యసేవలు అందడం లేదని అన్నారు. వాస్తవంగా పల్లె దవాఖానాల్లో ఎలాంటి పరీక్షలు లేవని మందులు సైతం ఇవ్వడం లేదని ఇలాంటి దవాఖానాలు ఉన్నా లేకున్నా ఒకటేనని అన్నారు. దవాఖానాను మూసేస్తే మరో దవాఖానాకు ప్రజలు వెళ్తారని అన్నారు. స్థానిక మంత్రి మల్లారెడ్డి పల్లె దవాఖానాలు సందర్శించి ఇక్కడి వసతులపై ఆరా తీయాలని ఎంపీపీ అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా తగిన చర్యలు చేపట్టాలని సర్పంచ్‌కు సూచించారు. సర్పంచ్ వై. కావేరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, కార్యదర్శి సునీత, వార్డు సభ్యులు కే. వీరేశం, బి.శ్రీనివాస్ గౌడ్, రాధ, మల్లేశ్, నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హకీంపేట క్రీడా పాఠశాల ఘటనపై విచారణ జరిపించాలి

**-నిందితుడు హరికృష్ణను శిక్షించాలి**

**-గురుకులాల్లో లైంగిక వేధింపులను అరికట్టాలి**

**ఘట్‌కేసర్, ఆగష్టు 14, ప్రభాతవార్త:** హకీంపేట క్రీడా పాఠశాలలో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితుడు హరికృష్ణను కఠినంగా శిక్షించాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాయలంలోని ఎంపిపి చాంబర్‌లో ఆయన సోమవారం మాట్లాడుతూ క్రీడావిద్యార్థినిపై లైంగిన వేధింపులకు పాల్పడిన హరికృష్ణ రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సన్నిహితుడు కావడంతో క్రీడాపాఠశాలకు ఓఎస్‌డిగా నియమించుకున్నారని తెలిపారు. నిందితునిపై కఠిన చర్యలు తీసుకొని శిక్షిస్తామంటూ మంత్రి కేసును తొక్కి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ గురుకులాలు, మెడికల్ కళాశాలలు, స్పోర్ట్ స్కూల్‌లో విద్యార్థినులకు రక్షణ లేదని లైంగిక వేధింపులు తాళలేక బయటకు చెప్పుకోలేక ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు 1900 మంది వైద్య విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొని తమ ప్రాణాలను కోల్పోయారని ఆరోపించారు. ప్రభుత్వ సంస్థల్లో లైంగిక వేధింపులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పురావృతం కాకుంగా చూడాలని ఎంపిపి డిమాండ్ చేశారు.

## ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి: సర్పంచ్


చౌదరిగూడలో నీటిప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్

**ఘట్‌కేసర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ సూచించారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో సోమవారం గంగోత్రి వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. గ్రామానికి చెందిన పసులాది మల్లేశ్ ఆధ్వర్యంలో నూతనంగా వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా సర్పంచ్ విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్‌కు నిర్వహకులు శాలువాతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు మంద స్వామిదాస్, మంచాల సుధాకర్, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, పాలడుగు సందీప్‌రెడ్డి, ఏనూతల నాగేశ్, కిష్టయ్య, విజయ్, నర్సింగ్, కృష్ణ, సురేశ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

### పాముకాటుకు గురైన వ్యక్తికి ఆర్థిక సహాయం

**దోమ. ఆగష్టు 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి సైదుపల్లి సాదిక్ పాము కాటుకు గురయ్యాడు. పాము కాలుకు కరవడంతో రక్తం వాపుతో తీవ్రమైన నొప్పి బాదతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంపై డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డికి వివరాలు గ్రామస్తులు తెలిపారు. దింతో తాను అందు బాటులో లేనందున తన అనుచరులను పంపించి బాదితున్ని పరామర్శిం చి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందజేశారు. ఆసుపత్రి ఖర్చుల కోసం 5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్ కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

**ఆమనగల్లు, ఆగస్టు14, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆమనగల్లు మండల బీజేవైఎం సోమవారం పలు శాఖల అధికారులను కోరింది. తహశీల్దార్ సిహెచ్ లలిత, ఎంపీడీఓ ఫారూఖ్‌హుస్సేన్, మున్సిపాలిటీ కమీషనర్ శ్యాంసుందర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈసంధర్భంగా బిజేవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు భగీరథ్ మాట్లాడుతూ ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల మండలాలలో ఆధార్ సేవా కేంద్రాలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆధార్ సేవా కేంద్రం లేక విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాల్గు మండలాలకు ముఖ్య పట్టణంగా ఉన్న ఆమనగల్లు మండల కేంద్రంలో నాల్గు ఆధార్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తే చుట్టు ప్రక్కల మండలాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజాసమస్యలను గుర్తించి అధికారులు తక్షణమే ఆమనగల్లు మండల కేంద్రంలో ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రం ద్వారా కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భగీరథ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కండెసాయి. నియోజకవర్గ ఇంఛార్జీ రవిరాథోడ్, మండల అధ్యక్షుడు వరికుప్పల శ్రీనివాస్, రాజశేఖర్, రాఘవ, కళ్యాణ్, శ్రీకాంత్, రవిందర్, సాయిబాబా, శేఖర్, సందీప్, బాలు, మహేశ్, ప్రభాష్, శ్రీహరి, సాయితేజ, కిషన్, సతీష్, శివ, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

## పాఠశాలకు దాతల సహకారం



విద్యార్థులకు షూ అందజేస్తున్న దాతలు

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 14,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు దాతలు సహకారం అందించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీసుధా నర్సింహులు, మాజి ఎంపిటిసి మాణెయ్యలు విద్యార్థులకు షూ, సాక్సులు అందజేశారు. అలాగె ఎంపిటిసి రాములు నోటు పుస్తకాలు, విశ్రాంత ఉపాధ్యాయుడు బుచ్చయ్య టై, బల్టులు, బోమ్మగళ్ల నర్సింహులు కంబాక్స్ బాక్సులు, పెన్సిల్‌లు, బోమ్మగళ్ల యాదయ్య పాఠశాలకు పెయింటింగ్ వేయిస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్బంగా పాఠశాల ఉపాధ్యాయులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్ద గోల్కొండ గ్రామ రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలి

**- రాచమల్ల జయసింహా**



**శంషాబాద్ ఆగస్టు14,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామంలో పేద రైతులకు భూములకు వెంటనే పట్టాలు అందజేయాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. దాదాపు 75 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పేద రైతులు దాదాపు 70 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఆయా సర్వే నెంబర్లలో ఉన్న భూములను రైతులు విక్రయించుకుంటే ఖరీదు చేసిన వారికి పట్టాలు మంజూరు చేస్తున్నారని సాగు చేసుకుంటున్న పేద రైతులకు మాత్రం పట్టాలు ఇవ్వడం లేదని బిఎస్పీ జిల్లా పక్షిమ విభాగం అధ్యక్షుడు రాజమల్ల జయసింహ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శంషాబాద్ ఎంఆర్ఓ దీనిపై స్పందించి పేద రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు మల్లగల్ల యాదగిరి, రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు యాపచెట్టు యాదగిరి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్మురి యాదయ్య గౌడ్, కార్యదర్శి అదిరలా రవి కుమార్, కార్యదర్శి భ్యాగరి శేఖర్, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు చిన్నగండు భాస్కర్, ఉపాధ్యక్షుడు చింతమోని రమేష్, కార్యదర్శి ఊటు అశోక్, పెదగండు నర్సింగ్ రావు ,బుడుత దశరథ మరియు బాధిత రైతులు నేర్దం శ్రీశైలం గౌడ్, సంగిగుడా గణేష్, యాపచెట్టు కిష్టయ్య, మీసాల ఉరుమందర్, రంగు జగన్, సంగిగుడా మహేందర్, దేశపాగ అనిత, తదితర నాయకులు పాల్గొన్నారు.

### అనాథ హక్కుల సంరక్షణ వ్యవస్థాపకుడు వెంకటయ్యకు సన్మానం

**శంషాబాద్ ఆగస్టు14,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అనాథల హక్కుల సంరక్షణ కోసం చట్టం తీసుకురావాలని గత అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న బి .వెంకటయ్యను శంషాబాద్ తెలంగాణ జాగృతి కన్వీనర్ కొండ పరమేష్ గౌడ్ సోమవారం సన్మానించారు. అనాథ హక్కుల పరిరక్షణ కోసం వారిని కేజి నుండి పీజి వరకు చదివించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవోను తీసుకువచ్చిన సందర్భంగా తొండుపల్లిలో సోమవారం ఆయనను సన్మానించారు. దాదాపు 20 సంవత్సరాలుగా వెంకటయ్య చేస్తున్న పోరాటానికి ఇప్పుడు ఫలితం లభించిందని పరమేష్ గౌడ్ అన్నారు. అనాథ పిల్లల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం ఎంతో సంతోషించదగిన విషయమని పరమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వలన రాష్ట్రలోని లక్షలాది మంది అనాథ బాల బాలికలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొక్కవోని విశ్వాసంతో పోరాటం చేసిన వెంకటయ్యను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో తొండుపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండ సుదర్శన్ గౌడ్, దొడ్డే పెంటయ్య, చంటి, నరేష్ గౌడ్, రాము గౌడ్, చిన్న ,తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



ఆమనగల్లులో హర్ ఘర్ తిరంగా బైక్‌ర్యాలీలో పాల్గొన్న యువకులు

**ఆమనగల్లు, ఆగస్టు14, ప్రభాతవార్త:** భారత 76వ స్వాతంత్ర్య దినోత్సవం పురష్కరించుకుని ఆమనగల్లు పట్టణంలో భారతీయ జనతా యువ మోర్చ ఆధ్వర్యంలో సోమవారం హర్ ఘర్ తిరంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టి జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ భారతమాతాకి జై అంటూ నినదించడంతో పట్టణ పురవీధులు మారుమ్రోగాయి. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కండెసాయి ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీకి యువకుల నుండి మంచి స్పందన లభించింది. ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసంధర్భంగా కండెసాయి మాట్లాడుతూ బానిస సంకెళ్ళను తుంచుకుని స్వేఛ్చావాయువులతో స్వతంత్ర్య భారతావనీగా అవతరించిన భారతదేశాన్ని ప్రతిఒక్కరూ సగర్వంగా గౌరవించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు, సిద్దాంతాలు పాటించి ప్రపంచంలో గౌరవ ప్రదమైన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం కీర్తించబడుతుందని సాయి కొనియాడారు. హర్ ఘర్ తిరంగా భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భగీరథ్, మండల అధ్యక్షుడు వరికుప్పల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్, రవిరాథోడ్, శేఖర్, మహేశ్, ఉమేశ్, రాఘవేందర్, రవిందర్, కిషన్, ప్రభాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ పురవీధుల్లో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, తదితరులు

**షాద్‌నగర్, ఆగస్టు 14, (ప్రభాతవార్త) :** దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు షాద్‌నగర్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని షాద్‌నగర్ పురవీధుల వెంట జాతీయ జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు పలువురు మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమాన్ని షాద్‌నగర్‌లో ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారిని స్మరించుకోవడం దేశ పౌరులుగా మన బాధ్యత అని అన్నారు. అమర వీరుల స్ఫూర్తితో దేశ ఐక్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని, ప్రతి యువకుడు దేశ భక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, సీనియర్ నాయకులు అశోక్‌గౌడ్, భూపాలచారి, వెంకటేష్ గుప్త, వంశీకృష్ణ, మనోహార్‌రెడ్డి, చెట్ల వెంకటేష్, మల్చరం మురళీ, లష్కర్‌నాయక్, మోహాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 16 నుండి సమ్మెకు దిగుతున్న ఎఎన్‌ఎం-2లు

**-అధికారులకు సమ్మె నోటీసు అందజేత**

**కందుకూరు, అగస్టు 14, ప్రభాతవార్త:** డిమాండ్‌ల సాదనకై ఈనెల 16 వతేదీనుండి ఎఎన్ఎం 2 లు సమ్మెకు దిగుతున్నట్లు నోటీసును అధికారులకు అందజేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎఎన్ఎంల 2 ప్రతినిదులు కందుకూరు అర్డీఓ సూరజ్‌కుమార్ తో పాటు తహసీల్దార్, ఎంపిడిఒ, మండల వైద్యాధికారులను కలిసి సమ్మె నోటీసు ప్రతులను అందించారు. ఈ సందర్బంగా సిఐటియు నాయకులు బుట్టి బాలరాజ్ మాట్లాడుతు గత 20 సంవత్సరాల కాలంగా ఎఎన్ఎం 2 సిబ్బంది ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులకు సమానంగా పనిచేస్తున్నారని కరోనా సమయంలో ప్రాణాలను పనంగా పెట్టి రోగులకు సేవలు అందించి ప్రమాదాల బారిన పడి ప్రాణాలను వదిలారని వాపోయారు. అయినా ప్రభుత్వం వారికి న్యాయం చేయలేదని వారి కుటుంబాలను గాలికి వదిలిందని అవేదన వ్యక్తంచేశారు. అయినా ప్రభుత్వం వారి సేవలను కోరుకుంటుంది కాని వారి న్యాయమైన డిమాండ్‌లకు పరిష్కారం చేయాలని అలోచన చేయడం లేదన్నారు. ఈ విషయంలలో ప్రభుత్వం ఎఎన్ఎం 2 ల డిమాండ్‌లను పరిష్కరించాలని వారికి ఉద్యోగ భద్రత



కందుకూరు ఆర్డీఓకు సూరజ్ కుమార్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న ఎఎన్ఎం 2 ప్రతినిధులు

కల్పించాలని సమాన పనికి సమాన వేతనం అందించాలని భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే అన్ని విదాల సౌకర్యాలను కల్పించాలన్నారు. 20 సంవత్సరాల కాలంగా పనిచేస్తున్న వీరిని తొలగించాలన్న ప్రయత్నాన్ని కుతంత్రాలను విరమించాలని డిమాండ్ చేస్తు ఈ నెల 16 నుండి సమ్మెకు దిగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం 2 ల ప్రతినిదులు వి పార్వతి, వి మనెమ్మ, పి బంజుల, యం అలివేలు, పి సునిత, మనెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# టెండర్లు దక్కని వారికి దరఖాస్తు రుసుములను తిరిగి చెల్లించాలి



మాట్లాడుతున్న ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, ఆగస్టు14, ప్రభాతవార్త:** వైన్స్ టెండర్లలో రిజర్వేషన్ అమలు చేస్తున్న ప్రభుత్వం వారికి మరింత న్యాయం చేసేలా రిజర్వేషన్‌లో టెండర్లు దక్కని అభ్యర్థులకు దరఖాస్తు రుసుములను తిరిగి చెల్లించాలని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వైన్స్ టెండర్లలో సామాజిక వర్గం ప్రకారం గౌడ్‌కు 15, ఎస్సి 10, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఆయా వర్గాల ప్రజల అప్పులు చేసి దరఖాస్తు చేసుకున్నారని, నాన్ రిఫెండబుల్ కాకపోవడంతో అనేకమంది ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ వైన్స్ టెండర్లలో రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు రుసుములలో రాయితీని కల్పించకపోవడం శోచనీయమన్నారు. జనరల్ దుకాణాలకు మాదిరిగా రిజర్వేషన్ దుకాణాలకు సైతం అదే రుసుములు స్వీకరించడంతో రిజర్వేషన్‌లపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్దిని తెలియజేస్తుందన్నారు. ఒక్కో దరఖాస్తుదారుడు రూ. 2లక్షలు కట్టి టెండర్లు దక్కకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీ, గౌడ్ వర్గాలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దరఖాస్తు రుసుములలో రాయితీ, దరఖాస్తు రుసుములను తిరిగి చెలించాలని ఆయన డిమాండ్ చేశారు. వైన్స్ టెండర్లలో అక్రమార్కులు ప్రవేశించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ప్రభుత్వం వైన్స్ దుకాణాలను రిజర్వేషన్‌ల ప్రకారం స్థాని కులకే కేటాయించేలా జీవోను విడుదల చేయాలని ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.

## అవుశాపూర్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటీ ప్రచారం



అవుశాపూర్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పార్టీ కొరకు ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ సీనీయర్ నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు పలుకాలని కోరుతూ గ్రామ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అవుశాపూర్ గ్రామంలో కార్యకర్తలు ఇంటింటీకి తిరిగి ప్రచారం నిర్వహించారు. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటీకి తిరిగి సమస్యలను అడిగితెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వృధులకు పింఛన్ నెలకు 4000 వేల రూపాయలు ఇస్తుందని, రైతుల రూణమాఫీ రెండు లక్షల వరకు చేస్తుందని తెలిపారు. గ్యాస్ సిలేండర్ 500 రూపాయలకే పంపిణీ చేస్తుందని తెలుపుతూ వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు మద్దతు పలుకాలని కోరుతూ ఇంటింటీకి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు వామన్ రెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సల్మాన్ ఖాన్, ముద్దం మహేశ్ యాదవ్, సాయి గౌడ్, మహేశ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### సెకండ్ ఎఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని ఎంపిపి సుకన్యకు వినతి

**యాచారం, ఆగస్టు 14 ప్రభాతవార్త** మండలంలోని సెకండ్ ఎఎన్‌ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం సెకండ్ ఎఎన్ఎంలు ఎంపిపి కొప్పు సుకన్యభాషకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా పలువురు సెకండ్ ఎఎన్ఎంలు మాట్లాడుతూ గత 16 ఏళ్లుగా కాంట్రాక్టు పద్దతిలో సెకండ్ ఎఎన్‌ఎంలను విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వం పర్మినెంట్ చేయకపోవడం దారుణమన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి వైద్య సేవలందించిన తమను రెగ్యులర్ చేయకుండా నోటిఫికేషన్ ఇవ్వడం సరైంది కాదన్నారు. 15 రోజుల్లో ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను ఉదృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు.

### మండల కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమావేశం

**యాచారం, ఆగస్టు 14 ప్రభాతవార్త** మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. రానున్న ఎన్నికల ప్రచారం కోసం సమన్వయ కమిటీ నాయకులందరికీ ఒక్కొక్కరికి రెండు గ్రామాల చొప్పున భాద్యతలను అప్పగించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి శ్రీనివాస రెడ్డి, ముసుకు నరసింహ, దూసర రమేష్, మోటె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి జీపిలో మొక్కలు నాటి...జాతీయ జెండా ఎగురవేయాలి

**-ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపిడివో**

**నందిగామ ఆగస్టు14,ప్రభాతవార్త :** ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యాక్రమంలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామపంచాయతీలో 75 మొక్క లు నాటి అక్కడే జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని నందిగామ ఎంపిడివో బాల్ రెడ్డి సోమవారం పంచాయతీరాజ్ కార్యదర్శులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆగస్టు15న ప్రతి ఒక్కరూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్ని దేశ సమైఖ్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### గునగల్ రిజర్వాయర్‌ను పరిశీలించిన హెచ్‌ఎండబ్ల్యుఎస్ విజిలెన్స్ డిఎస్పీ జ్ఞానేందర్‌రెడ్డి



రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న హెచ్‌ఎండబ్ల్యుఎస్ విజిలెన్స్ డిఎస్పీ జ్ఞానేందర్‌రెడ్డి

**యాచారం, ఆగస్టు 14 ప్రభాతవార్త** మండల పరిధిలోని గునగల్ రిజర్వాయర్‌ను హెచ్‌ఎండబ్ల్యుఎస్ విజిలెన్స్ డిఎస్పీ జ్ఞానేందర్‌రెడ్డి, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. గతంలో యాచారం పోలీస్ స్టేషన్‌లో 2011లో ఎస్‌హెచ్‌వోగా ఉన్న ఆయన ప్రస్తుతం హెచ్‌ఎండబ్ల్యుఎస్ విజిలెన్స్ డిఎస్పీ విధులు నిర్వహిస్తున్న ఆయన విధుల్లో భాగంగా నల్లగొండ జిల్లా కోదండపూర్‌లో ఉన్న రిజర్వాయర్‌ను పరిశీలించి అనంతరం గునగల్‌లో ఉన్న రిజర్వాయర్‌లోని మూడు ఫేజ్‌లను పరిశీలించారు. క్లోరినేషన్ అంశాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

### మండల మహిళా సమాఖ్య సమావేశం

**యాచారం, ఆగస్టు 14 ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. మహిళలు పొదుపు ఖాతాలతో ప్రభుత్వం అందజేసే వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో బ్యాంకులకు చెల్లించి బ్యాంకుల పురోభివృద్దికి కూడా సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో విజయలక్ష్మి, ఎపిఎం సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, పద్మ, విజయలక్ష్మి, సుజాత, సీసీలు రాజు, గణేష్, శ్రీహరి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కొప్పు సుకన్యభాష

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



ఎల్లమ్మగుడి నిర్మాణ భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్

**కడ్తాల్,ఆగస్టు 14 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో ఎల్లమ్మగుడి నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ భారతమ్మ విఠలయ్యగౌడ్, ఎంపిటిసి సభ్యులు బొప్పిడి గోపాల్, గ్రామ పెద్దలతో కలిసి ఎల్లమ్మ గుడి నిర్మాణ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిర్మాణం చేపడుతున్న ఎల్లమ్మ గుడి నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత కూడా అంతే భక్తి శ్రద్ధలతో దేవాలయంలో సేవలు, భజన కీర్తనలు దూప, దీప నైవేద్యాలు నిరంతరం కొనసాగుతుండాలని అప్పుడే ముక్తి,శక్తి, ఆ ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, సీనియర్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, లక్ష్మినారాయణ, బీమ్లానాయక్, పాండుగౌడ్, పారేశా, వెంకటేష్, మాజీ ఎంపిటిసి యాదయ్య, కృష్ణయ్య, యాదగిరి, నరేష్, పాండు, గుడి నిర్మాణ కమిటి సభ్యులు నరసింహ, రమేష్, మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్‌బాబా, వంశీ, శివ, ధర్మనాయక్,రాములు, రవి, నర్సింహ, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వామే



సమావేశంలో మాట్లాడుతున్న కిచ చ్నన్నగారి లక్ష్మారెడ్డి

**షాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి షాబాద్ లోని ఆన్‌మోల్ గార్డెన్లఓ చేవెళ్ల నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమానికి పీసరి సురేందర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గౌరీ సతీష్‌లతో కలిసి ఆత్మీయ సమ్మెళనం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కర్నాటక పలితాలే తెలంగాణలో కూడా రిపిట్ అవుతాయని, కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దళారీ వ్యవస్థ నడుస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన భూములను కేసీఆర్ ప్రభుత్వం అమ్ముకుంటుందన్నారు. దళితులకు మూడెకరాలు ఇస్తానన్న కేసీఆర్ వారి వద్ద ఉన్న భూములను గుంజుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలందరికి సరైన న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ ప్రధనా కార్యదర్శి పామెన భార్గవరాం, నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శణ్, రాంరెడ్డి, బర్ల యాదయ్య, పెంటారెడ్డి, రషీద్‌పటేల్, అక్తర్, చంద్రయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బూత్ మేళాను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కంజర్ల ప్రకాష్

**షాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఈనెల 21న చేవెళ్లలో నిర్వహిస్తున్న బూత్ మేళాను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన శక్తి కేంద్ర ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, కార్యకర్తలు, నాయకులు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కిరణ, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ప్రధాన కార్యదర్శి సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శ మాణయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీశైలం, జిల్లా యువమోర్చా కార్యదర్శి మహేందర్, నాయకులు రవీందర్‌రెడ్డి, ప్రశాంత్, వినయ్, సందీప్, శివారెడ్డి, రవిగౌడ్, వమేష్, అరుణ్, విక్రమ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల బారినపడకుండా అవగాహన పెంచుకోవాలి

**శంకర్‌పల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** సైబర్ నేరాల బారిన పడకుండా చిన్నప్పటి నుంచే అవగాహన పెంచుకోవాలని రాజేంద్రనగర్ అదనపు డిసిపి సాదన రష్మీ పెరుమాళ్ అన్నారు. పాఠశాల విద్యార్థులకు పిల్లల్లో భద్రత పరమైన అంశాలపై చైతన్యం తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసిన చైల్డ్ సేఫ్టీ క్లబ్‌లో విద్యార్థులను ఉద్దేశించి ఆమె సోమవారం ప్రసంగించారు. మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్, కొండకల్ గ్రామంలోని ప్రాచిన్ గ్లోబల్ స్కూల్‌లో చైల్డ్ సేఫ్టీ క్లబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైన వారు తక్షణమే భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1930 నెంబర్‌కు కాల్ చేసి ఏవిధంగా ఫిర్యాదు చేయాలో అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన, మైనర్లకు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే పరిణామాలు వంటి అంశాలను ఆమె వివరించారు. చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, ఏదైనా జరిగినప్పుడు 100కి డయల్ చేసి సహాయం పొందడం వంటి విషయాలను తెలియజేశారు. నేటి హైటెక్ యుగంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని, అటువంటి వాటి పట్ల చిన్నప్పటి నుంచే అవగాహన పెంచుకుని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకిలా పోలీస్ స్టేషన్ అధికారి పి.నరేష్, ఎస్ఐలు సి.కోటేశ్వరరావు, కె.కృష్ణలు పాల్గొన్నారు.



చైల్డ్ సేఫ్టీ క్లబ్‌లో విద్యార్థులకు పలు భద్రతాపరమైన అంశాలపై అవగాహన కలిగిస్తున్న రాజేంద్రనగర్ అదనపు డిసిపి సాదన రష్మీ పెరుమాళ్

## కాంగ్రెస్‌లోనే యువతకు ప్రాధాన్యం




**చౌడపూర్ ఆగస్టు14,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తనయుడు రితిక్ రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.రితిక్ రెడ్డి మాట్లాడుతూ...యువతకు కాంగ్రెస్ పార్టీలో అధిక ప్రాధాన్యత ఇస్తామని,నిరుద్యోగ భృతి,యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని కొత్త రేషన్ కార్డులకు అవకాశమే ఇవ్వకుండా పేదవారి కడుపు కొడుతుందని ,ప్రస్తుత ప్రభుత్వ తీరును ప్రజలు గమనించి,రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అందుకుగాను యువకులు కృషి చేయాలని రితిక్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, దామోదర్ రెడ్డి,యాదయ్య,నీల్య నాయక్,రాము,సాలె బుచ్చయ్య,బచ్చలి మల్లేష్,నర్సింలు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం ఫిర్యాదులు పరిశీలన



పిసిఎం తండాలో గృహలక్ష్మి పథకం ఫిర్యాదును పరిశీలిస్తున్న ఎంపిఓ షఫీ ఉల్లా

**ధారూర్ ఆగస్టు14,ప్రభాతవార్త :** గృహలక్ష్మి పథకానికి మండల వ్యాప్తంగా 3000 దరఖాస్తులు వచ్చాయి.సోమవారం మండలాధికారులు గ్రామాల వారీగా ప్రత్యేకంగా నాలుగు బృందాలుగా ఏర్పడి పరిశీలన ప్రారంభించారు.తహసీల్దార్ భువనేశ్వర్‌ను నాగసముందర్, అల్లాపూర్, రుద్రారం ,రాంపూర్ తండా గట్టెపల్లి,గడ్డమీది గంగారం,నర్సాపూర్,ఎంపిడివో చంద్రశేఖర్‌ను కేరెళ్లి,ధారూర్ స్టేషన్,తరిగోపుల, ధారూర్,రాజాపూర్,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లను చింతకుంట,హరిదాసు పల్లి,హౌస్ పల్లి,కుక్కింద ధర్మాపూర్, ఎబ్బానూర్,కొండాపూర్ కాలన్,అల్లీపూర్,పిసిఎం తండా,మోమిన్ కాలన్,ఏపిఎం శ్రీనివాసులును అంపల్లి,కుమ్మరి పల్లి,మోమిన్ ఖుర్ద్,మైలారం,నాగారం,నసంపల్లి,అంతారం గ్రామాలలో మండల అధికారులు గ్రామస్థాయి అధికారులతో కలిసి ఫిర్యాదులను పరిశీలిస్తున్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్

**-అల్లాపూర్ గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర**

**-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

**ధారూర్ ఆగస్టు14,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సేల హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో మండలంలోని అల్లాపూర్ గ్రామంలో సోమవారం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గడపకు వెళ్లి కాంగ్రెస్ హామీలను ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌ని ఆదరిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.హాత్ సే హాత్ జోడో యాత్రతో ప్రజలకు మరింత చేరువై కాంగ్రెస్ పార్టీని తీసుకొస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో ప్రజలను పిడించి కార్పొరేట్ బడాబాబులకు దోచిపెడుతుందని దేశ ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500కు గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి రాములు,బాబా ఖాన్,బిసి మండల అధ్యక్షుడు మంత్రి శివ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ బలోపేదానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు గణేష్ పేర్కొన్నారు.సోమవారం జెక్కెపల్లి గ్రామంలో గణేష్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో 50లక్షల రూపాయల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మరియు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందే విధంగా చూడాలని కెసిఆర్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మోజారీటితో గెలిపించుకోవాలని పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంగలి వెంకటయ్య,కుర్వ మల్లేశం,బొల్లె రాజు, కుమ్మరి లాలప్ప,పొట్ట బాలరాజు,రామకృష్ణ, కె.లాలప్ప, కె.శ్రీనివాస్,ఎం.శ్రీకాంత్,డి.జగన్,కుమ్మరి ఆనంద్,శేఖర్, రాములు,తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ అభివృద్ధి పనులకు భూమిపూజ

**తాండూరు టౌన్ ఆగస్టు14,ప్రభాతవార్త :** చాలా కాలంగా అభివృద్ధికి నోచుకోని 5 ఎకరాల పాతకుంట పార్కుకు సోమవారం తాండూరు పట్టణంలోని ఆదర్శనగర్ పాతకుంట పార్కు టియుఎఫ్ఐడిసి నిధులు 6 కోట్లతో పార్కు అభివృద్ధి పనులను 12వ వార్డు కౌన్సిలర్ పూజా రజనీకాంత్ పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న కౌన్సిలర్

# కెసిఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారు : రేవంత్‌రెడ్డి



టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఎస్‌పి, బిజెపి, టిడిపి నాయకులు

**కందుకూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కందుకూరు మండలానికి చెందిన బిఎస్‌పి, బిజెపి టిడిపి నాయకులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం ఎన్నికల ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు జెడ్పి మాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి, పిఎసిఎస్ మాజీ చేర్మెన్ సరికొండ మల్లేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్రిష్ణానాయక్‌ల అద్వర్యంలో బిఎస్‌పి నియోజకవర్గం ఇంన్‌చార్జి అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ, సల్వేటి పరమేష్, తో పాటు బారీ సంఖ్యలో అయా పార్టీల కార్యకర్తలు నాయకులు రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి అధ్యక్షులు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. సాదించుకున్న తెలంగాణ లో బిఅర్ఎస్ పాలనలో అమరుల అకాంక్షలు అశయాలు నెరవేరడం లేదన్నారు. ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. వీరి పాలనపైన ప్రజలు విసిగి పోయారన్నారు. కాంగ్రెస్ పాలనద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ప్రజల అశయాలను అకాంక్షలను నెరవేరుస్తుందని తెలిపారు. దానికోసం ప్రజలను చైతన్యం చేయాలని కేసిఅర్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఇంటికి సాగనంపాలని రాక్షస పాలనకు చరమగీతం పాడాలని సూచించారు. పార్టీకోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి యస్ పాండు, జి ప్రభాకర్‌రెడ్డి, యస్ జగన్, ఇ శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహ్మాచారి, వినోద్‌చారి, సురేందర్, పాండురంగారెడ్డి, పార్టీలో చేరిన వారితోపాటు పలువురు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**-చేతివృత్తుదారును ఆదుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం**

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



చేతి వృత్తిదారులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,ఆగష్టు 14ప్రభాతవార్త** గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం కొడంగల్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంబించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలంగాణా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలను సొంతం చేసుకున్న ఘనత మనదేనన్నారు.అంతేగాక గ్రామాల అభివృద్ధికి విశేషంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.కొడంగల్ నియోజకవర్గంలో గత 40 ఏళ్ళ నుంచి కానీ అభివృద్ది నేడు సకారమవుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పకీరప్ప,నాయకులు సిద్దిలింగప్ప,ప్రకాష్,ఎంట్ల మల్లయ్య,ముక్తార్, మధుసుదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**చేతి వృత్తిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే :** చేతి వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వంద శాతం సబ్సీడీపై రాష్ట్ర ప్రభుత్వం రూ.1లక్ష అందిస్తున్నదని,ఇకపై నియోజకవర్గానికి 300 మందికి చొప్పున ప్రతినెల పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని కోస్గీ పట్టణంలోని ఏబీకే ఫంక్షన్‌హాల్‌లో 300 మందికి ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున 300 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఇంత అభివృద్ధి,పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తు చిత్తశుద్ది ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు.గత పాలకులు అనేక ప్రభుత్వాలు సంక్షేమంలో కేవలం కంటితుడుపు చర్యలకే పరిమితం అయ్యాయని కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తు అదుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డిలతో పాటు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,జడ్పీటీసీలు పాల్గొన్నారు.

## లింగారెడ్డిగూడ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గానికి నియామక పత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

**షాద్‌నగర్, ఆగస్టు 14, (ప్రభాతవార్త) :** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రంగంపల్లి సురేష్‌గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా భిక్షపతియాదవ్, ఉపాధ్యక్షులుగా ధనుల చందు యాదవ్, ప్రధానకార్యదర్శి రంగంపల్లి శ్రీధర్‌గౌడ్, సహాయ కార్యదర్శి ఎం.రవిగౌడ్, కోశాధికారిగా కటిక గణేశ్, సహాయ కోశాధికారిగా చిటికెల కృష్ణ తదితరులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సన్మానించి పార్టీ అభివృద్ధి కోసం, వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం కృషి చేయాలని వారికి సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి అందించే సంక్షేమ పథకాలను వివరించాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, ముంన్ముందు మరిన్నిపదవులు వస్తాయని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పకీర్ పాష, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రంగంపల్లి వెంకటేష్‌గౌడ్, వార్డు సభ్యుడు మల్లేష్‌యాదవ్, చీపిరి గణేష్‌యాదవ్, గొద రమేష్‌యాదవ్, మాజీ వార్డు సభ్యుడు ఎస్. లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్‌కే యాసీన్, భీష్మ రమేష్, కె.శేఖర్, బి.రాఘవేందర్, ధనుల రాజు, మంగలి మహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఎన్ఆర్ఐ సామాగ్రి అందజేత




ప్రధానోపాధ్యాయుడికి ప్రార్దనా సామాగ్రిని అందిస్తున్న దృశ్యం

**కొడంగల్,ఆగష్టు 14ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రార్దనా సమయంలో ఉపయోగించే సామాగ్రిని ఎన్ఆర్ఐ హరిప్రసాద్ వశిష్ట కుటుంబ సభ్యులు సోమవారం అందజేశారు.అదే పాఠశాలలో చదువుకొని అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన హరిప్రసాద్ వశిష్ట తండ్రి దివంగత నరహరి వశిష్ట జ్ఞాపకార్థం ప్రార్దనా సమయంలో ఉపయోగించే రెండు బ్యాండ్లు,తప్పెట్లు పంపిణీ చేశారు.ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,సామాజిక కార్యకర్త మురారి వశిష్ట,డీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీల చేతుల మీదుగా పాఠశాల హెడ్‌మాస్టర్ రాంరెడ్డికి సామాగ్రిని అందజేశారు.కొడంగల్‌కు చెందిన హరిప్రసాద్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించారు.ప్రస్తుతం అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.ఆయన పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తనవంతు సహాయం చేస్తున్నారు.గతంలో తన దాతృత్వాన్ని చాటుకొని స్ధానికుల నుంచి అభినందనలు అందుకున్నారు.మాతృభూమిపై మమకారంతో తాను పుట్టి పెరిగిన గ్రామానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎన్ఆర్ఐ హరిప్రసాద్ ఫోన్ ద్వారా తెలిపారు.కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు శీలాదేవి,మున్సిపల్ కోఅప్షన్ సభ్యులు మునీర్,ఉపాధ్యాయులు గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఏఎన్ఎంలు.

**తాండూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త :** కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ నెల 15న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెను విజయవంతం చేయాలని సోమవారం తాండూరు పట్టణం లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని పిపి యూనిట్‌లో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాకముందు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీలను విస్మరంచారని అన్నారు. గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని మండిపడ్డారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశా రు. ఆగస్టు 15 నుండి చేపట్టనున్న నరివధిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రోజా, వెంకటమ్మ, భారతి, మల్లమ్మ, జయలక్ష్మి, వెదేవి, సైదమ్మ, శాంత, సుశీల, పుష్ప, శ్రీదేవి పాల్గొన్నారు.

# నేడు షాద్‌నగర్‌కు మందకృష్ణ మాదిగ రాక

**- షాద్‌నగర్‌లో విశ్వరూప సన్నాహక సదస్సును విజయవంతం చేద్దాం : ఎమ్మార్పీఎస్ నాయకులు**



ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పెంటనోళ్ల నర్సింహ్మా, తదితరులు.

**షాద్‌నగర్, ఆగస్టు 14, (ప్రభాతవార్త) :** ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ త్వరలో హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా మంగళవారం షాద్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో విశ్వరూప సన్నాహక సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నర్సింహ్మా మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలనే లక్ష్యం తో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో త్వరలో హైదరాబాద్‌లో విశ్వరూ ప మహాసభను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా మంగళ వారం షాద్‌నగర్‌లో నిర్వహించే సన్నాహక సదస్సులో ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్యఅ తిథిగా హాజరవుతున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తం అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆశోక్, బాలరాజు, పాండు, సాయికుమార్, శ్రవణ్‌కు మార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**-రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబుజర్వర్ తేరిసా**



**శంషాబాద్ ఆగస్టు14,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఏఐసిసి ప్రతినిధి రాజేంద్రనగర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ ఇంచార్జీ థెరిసా సూచించారు.సోమవారం శంషాబాద్‌లో జరిగిన మండల మున్సిపల్ మహిళా కాంగ్రెస్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమెను జడ్పిటిసిగా పోటీ చేసిన గడ్డం విజయశేఖర్ యాదవ్ సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవడంలో మహిళల పాత్ర కిలకమని సూచించారు.ప్రతి మహిళ కాంగ్రెస్ పార్టీని విజయపతాన నడపడం కోసం కృతనిశ్చయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జయమ్మ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సదా లక్ష్మీ,శంషాబాద్ మండలం తుప్పర తండా సర్పంచ్ సభావత్ హన్సీ,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్, శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్,శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్,మహేందర్ ముదిరాజ్,ఉపాధ్యక్షుడు బొబ్బిలి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు దారులు స్వంత ఇంటి స్థలం కలిగియుండాలి : ఆర్ఐ రాజురెడ్డి



జనగాంలో గృహలక్ష్మి ఇండ్ల విచారణ చేపడుతున్న ఆర్ఐ తదితరులు

**పెద్దేముల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులు స్వంత ఇంటి స్థలం కలిగియుండాలని మండల ఆర్ఐ రాజురెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం జనగాంలో గృహలక్ష్మి పథకం కింద ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి స్థలాలను పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజురెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కింద ఇళ్ళు నిర్మించుకునేవారు తప్పనిసరిగా రెండు గదులు, మరుగుదొడ్డి, ఆర్‌సిసి స్లాబ్‌తో నిర్మించుకోవాలని అన్నారు. దరఖాస్తు దారులు అదే గ్రామంలో నివసిస్తు, ఓటర్ ఐడి, ఆదార్ కార్డు తప్పనిసరి కలిగియుండాలని అన్నారు. జిఓ నెం.59 ద్వారా డిసెంబర్ 31, 2014 లబ్ది చేకూరితే అనర్హులని అన్నారు. ఎంపికైన లబ్దిదారునికి రూ.3 లక్షలు 100 శాతము సబ్సిడిపై మూడు పర్యాయములు బెసిమెంట్ లెవెల్, రూఫ్, పూర్తి అయిన గృహలక్ష్మి పోర్టల్ యందు అప్‌లోడ్ చేసిన తరువాత పేమెంట్ చేయబడుతుందని, విచారణ పారదర్శకంగా చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి టీఏ అంజిలయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, నాయకులు స్వామిదాసు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.







